ఆఆ ఆయిల్ పాలిటిక్స్ వరకూ
నా అనర్గళ ఉపన్యాసానికి
గుండె కదిలి చూపు చెదిరి
సుబ్బలక్ష్మితో పెళ్ళి చేసాడు వాళ్ళ నాన్న
గాలివాటుకు తిరుగుతున్న బతుకు నావకు తెరచాప లేచింది
వానాకాలం చదువుకు ఉపన్యాస బలిమికి రాజకీయాలు చేరువైంది
పుష్కరకాలంలో సర్పంచ్ అప్పారావును
రాష్ట్రమంత్రై అప్పారావుసారుగా మారాను
అప్పారావు పేరు చెబితే ప్రపంచ దేశాల నుండి
అప్పు పుట్టే స్థాయి కెదిగాను
మా పెద్దవాడు బ్యాంకులో రుణాలు తెస్తాడు
మా చిన్నవాడు కో ఆపరేటివ్‌లు తెరిచి మూస్తుంటాడు
అప్పుమయమైన ప్రపంచంలో
అందరం ఆనందంగానే ఉన్నాం
జీవితం ధన్యమైంది
అప్పారావు పేరు సార్థకమైంది.



# సుజన రంజని

స్వభాను ఉగాది ప్రత్యేక హాస్య కవితా సంకలనం

ముఖ్య సంపాదకత్వం
**కిరణ్‌ప్రభ**

# SUJANARANJANI

*A Silicon Andhra Special Issue Commemorating*
*Swabhanu Ugadi Haasya Kavi Sammelanam - 2003*

*Chief Editor*
**KIRAN PRABHA**
(kiran@kiranprabha.com)

*President*
**Anand Kuchibhotla**
(anand@kuchibhotla.com)

*Secretary*
**Ravi Nyalakonda**
(ravi_desai@go.com)

*Vice - President*
**Srinivas Cherukupalli**
(nsc@cypress.com)

*Treasurer*
**Suba Garlapati**
(subagarl@yahoo.com)

*Joint Secretary*
**Sarala Nichanamatlu**
(keravani@yahoo.com)

# 'హసనం మరచిన ప్రహసనం'



-శాంతి కూచిభొట్ల

షడ్రుచుల మేళవింపుతో ఉగాది పచ్చడి
కొత్త సంవత్సరాది ఉదయాన్ని
జనగణాల జీవన సూత్రాన్ని స్ఫురింపచేస్తూ
ఆరు ఋతువుల కాలంతో పాటుగా
అనుభూతుల సమ్మేళనాన్ని -
సంయమనంతో సమన్వితం చేయిస్తుంది
కవుల కల్పనల తీపి కలువలు పూయిస్తుంది
చిన్నారుల నోట ఉగ్గుపాలవుతుంది
గృహస్తుల పాలిట మింగలేని వేప పచ్చడౌతుంది
తేనెలొలుకు ఇల్లాలి పాత్ర హాస్య ప్రేరితమౌతుంది
ఇంటి పెద్దల మాటల సాంప్రదాయమౌతుంది...
ఐనా...
వ్యంగ్య కర్తల ధాటికి చేదు నిజమౌతుంది
ఇదంతా...చివరికి
హసనం మరచిన ప్రహసనం ఔతుంది....!




## స్వచ్ఛమైన తెలుగుదనానికి
## అచ్చమైన చిరునామా

www.siliconandhra.org

# 'కాటన్ చీరె'



- విజయలక్ష్మి నీలంరాజు

పట్టుచీరె పట్టుకెళ్తే
కిస్ మిస్‌తో ఖీర్ దొరికింది
కాటన్ చీరె కొనుక్కెళ్తే
'కిస్' కాస్తా మిస్ అయింది....!
ఎందుకంటే...
ఆ చీరె నాల్గురోజుల్నాడు 'చీరసాగరం'లో వెలిసింది.
రెండుసార్లు కట్టుకుని....
నీళ్ళలో పెడితే
దాని రంగు వెలిసింది.
ఆ రోజు అతనికి దొరికింది
స్వీటుకు బదులు హాటు హాటు దండకం...!
అయ్యో....! అప్పెట్టి కొన్నానే అని అఘోరిస్తుంటే
అంతట్లో గుర్తొచ్చింది పెళ్ళిరోజొస్తోందని
క్రెడిట్ కార్డు బిల్లు కట్టాలని కేలండర్ చూస్తుంటే
అప్పుడే తెల్సింది - పెద్ద పండగ దగ్గర పడుతోందని....!



# సాహితీ సుమసౌరభం

“తెలు

- కూచిభొట్ల ఆనంద్
anand@kuchibhotla.com
అధ్యక్షుడు, సిలికానాంధ్ర

# 'వక్రవ్యాకరణం'

(తెలుగువాడిమాటలతీరుమీద
-వచన కవిత)



-వంగూరి చిట్టెన్ రాజు

తెలుగులో పురుష (షు) లు మూడు రకాలు
ప్రథమ పురుష అంటే ఉత్తమం
ద్వితీయ పురుష మధ్యమం
తృతీయ పురుషుడెప్పుడూ అధముడే

ఉదాహరణకి

నేను ఇష్టమైనవి తింటాను



గా ఓ ప్రత్యేక 'హాస్య కవితా సంకలనాన్ని' ప్రచురించడం .... మాకు తెలిసినంతవరకూ ఇదే మొదటిసారి.

హాస్య కవితలు మిగతా హాస్య రచనల (జోక్స్, కార్టూన్స్) లాగా కడుపుబ్బ నవ్వించలేక పోవచ్చు, పగలబడి నవ్వే అవకాశాన్ని ఇవ్వక పోవచ్చు.... కానీ ఒకసారి మన పెదాల మీద చిరునవ్వులు పూయించడం, మనసుని ఓ మంద్రమైన చల్లని గాలి స్పృశించిన అనుభూతిని కలిగించడం.... జరిగితే ఆ 'హాస్య కవిత' ప్రయోజనం సిద్ధించినట్లేనని నమ్ముతున్నాం. అందుకే హాస్య కవితల పోటీకి కవితల్ని ఆహ్వానించినప్పుడు 'వ్యంగ్యం, చతురత'... కూడా అర్హతలుగా ప్రకటించడం జరిగింది... ఈసారి కూడా సమకాలీన సమస్యల మీద వస్తు వైవిధ్యంతో వచ్చిన కవితల్లో సునిశితమైన హాస్యం, వ్యగ్యం... తొంగి చూడడం గమనించదగ్గ విశేషం....

*"గెలుపు ఓటములు మాఫియాధీనాలు... ఫిక్సైన ఆట లైవ్‌లో*
*దేశభక్తి నిలువెల్లా పులుముకున్న ఆటగాడు నిమిత్తమాత్రుడు..." (ఎనిమిదో ప్రపంచ యుద్ధం)*

*"ఉగ్గుపాలతో ఇంగ్లీష్ డ్రింకింగ్ నాదైనట్లు*
*ఊదర గొట్టేస్తా వాడిని*
*ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ మన తెలుగంటూ*
*కాలరు మాత్రం ఎగరేస్తుంటా...." (తెలుగోడి తెగులు)*

*"వెబ్‌సైట్‌లో చూశా*
*అందులో రంగూ, రుచీ, వాసనా మార్చా*
*హైటెక్ ఉగాది పచ్చడి చేశా...." (హైటెక్ ఉగాది పచ్చడి)*

*"బుద్ధిగా కూర్చునే మా బావగారే బుద్ధావతారం*
*కనిష్ఠుడైనా విశిష్టమైన ఆలోచనలు గల మా మారిదే వామనావతారం..." (దశావ తారాలు)*

ఇంకెన్నో సెటైర్‌లు నింపుకున్న కవితలని మీ ముందుకి తీసుకొస్తున్నాం...!

ఎప్పటిలానే మా ప్రయత్నానికి నూటికి నూట యాభై శాతం సహాయ సహకారాలు అందించిన 'రచన' శాయిగారూ... వచ్చే ఉగాదికి మేం తీసుకురాబోయే సరికొత్త ప్రయోగానికి, సంవత్సరం ముందుగానే మీ సమయాన్ని 'రిజర్వ్' చేస్తున్నాం. ఆంధ్రదేశం లోని, అమెరికాలోని కవితాభిమానులూ.... మరోసారి మీరందిస్తున్న ఉత్సాహ ప్రోత్సాహాలకి ధన్యవాదాలతో, హాస్యాభివందనాలతో

సిలికాన్ వేలీ, మీ
5, ఏప్రిల్ 2003 **కిరణ్‌ప్రభ**

*kiran@kiranprabha.com*
ప్రధాన సంపాదకుడు, సుజనరంజని

# అమెరికా వంటింటి పజ్యాలు



— సత్యం మందపాటి

**హనుమంతుడి ముందు:**

మనసులో పదిలంగా నిలిచే వున్నాయి ఆరుద్ర ఇంటింటి పజ్యాలు
ఆ బాణీలోనే బోణీ చేస్తున్నాను నా అమెరికా వంటింటి పజ్యాలు
నమస్కారం గురూగారూ మీ ముందు వేస్తున్నాను కుప్పిగంతులు
జనానికి ఎప్పుడు నచ్చకపోతే అప్పుడే వీటికి చెబుదాం అప్పగింతలు





ప్రథమ బహుమతి పొందిన కవిత

# "ఎనిమిదో ప్రపంచ యుద్ధం"



— యర్రమిల్లి విజయలక్ష్మి

**పి**ల్లాడు పండులా చదువుకునేవాడు -
బంతిలా గెంతులేసి ఆడుకునేవాడు....
ఎవరో చిల్లంగో, చేతబడో చేసినట్టు పిచ్చిచూపులు చూసుకుంటూ
పోరూం వరండాలో మందలో చేరి

ఆవకాయ డొక్క తరవాణీ అన్నంలో నంచుకొని
మెక్కి, మెక్కి, లావైన మా పాలేరు.

"మాదాకవళం ఏయండమ్మా" అని రాత్రి ముష్టిది వస్తే,
తినగా మిగిలిన అన్నం పడేసేవాళ్ళం, కానీ
నంచుకుందికి ఒక ఆవకాయ డొక్క కూడా వేయలేదే
అని ఇప్పటికీ అనిపిస్తుంది చివుక్కుమని మనస్సు.

నౌపడా నించి గుణుపురం వెళ్ళే మీటర్ గేజీ రైలు బండి
ఎంత స్లోగా వెళ్తుందో తెలుసా?
బక్క చిక్కిన ముసలి మామ్మ టెక్కలి అప్పులో నడుస్తూ
ప్రక్కనే వెళ్తున్న ట్రైన్ కన్నా వేగంగా నడిచిందని ప్రతీతి.
ఇప్పటికీ చెప్పుకుంటూ ఉంటారు ఆ కథలు.
పాపం జాలి వేస్తుంది, అప్పటి ఆ టికెట్టు కలెక్టరు, గార్డుల
అవస్థలు తలుచుకుంటూ ఉంటే.

పాతపట్నంలో మా నాన్న అద్దెకుండే వెనక ఇంట్లో
మధ్యాహ్నం అన్నం తిని మజ్జిగ అన్నంలో ఆవకాయ
నంచుకొని, డొక్క చప్పరించే వేళకి ఠంచనుగా వినిపించేది
ఈ గుణుపురం బండి డుబు డుబులు దూరంగా వంశధార బ్రిడ్జి మీద.

కళింగపట్నంలో నన్ను పెంచుకున్న మా అమ్మ
ప్రొద్దున్నే చద్ది అన్నం కడుపు నిండా పెట్టి పంపేది స్కూలుకి
చప్పటి ఆ చద్దన్నానికి చక్కటి రుచి తెచ్చింది ఆవకాయ ముక్కే!
టక్కుమని నెత్తి మీద తగిలేది ఆ షెల్ఫ్. కానీ ఆ బాధని
మరిపించింది నోట్లో ఉన్న ఆ ఆవకాయ డొక్కే!

ముఖ్యంగా కోలంగోవా, కలెక్టరు మామిడి కాయలు
కోసి పెట్టిన పాత ఆవకాయ ముక్కలలోని డొక్కలు
ఊరి, ఊరి చప్పరించినపుడు బావుంటాయి
దాని ఆఫ్టర్ టేస్టే వేరు!
కొత్త ఆవకాయ ఊట అన్నంలో కలుపుకున్నా,
కందిగుండ అన్నంలో నంచుకున్నా,





భారత్ జిందాబాద్...!
నుదుటికీ, చెక్కిళ్ళకీ - గుండెలకీ, దండలకీ -
విభూతి పట్లలా జండా రంగులు పూసుకుని -
ప్రపంచ కప్పు షేపు క్రాఫింగు కొట్టించుకుని
ముఠా నాయకుడి రంగుల ముఖచిత్రం మెడల్లో తగిలించుకుని -
ముప్పై అడుగుల బ్యాటు ఎత్తి పట్టుకుని
జిందాబాదులు కొడుతూ ప్రచారం సాగించి -
'దేవుఁడా మా గాంగుని గెలిపించు
నడిచి నీ కొండకు వచ్చి గుండు కొట్టించుకుంటా...
పాకెట్ మనీ అంతా ముడుపు చెల్లించుకుంటా...."

పెద్దవారు పిల్లకారు, కారులో షికారులు
వేరు వేరున వివిధ కారుల జోరు జోరున కారు పోకడ
కారు కుంటితే భజగోవిందం దారి తప్పితే తిరగానందం ॥ఏమని॥

వివిధమైన రూపములతో సహజమైన కళలు కలిగి
ఏ ప్రక్కన చూసినా బహు చక్కని సౌధము
అడుగడుగున జన నడవడి పరిగెడుతూ జన సందడి
ఎక్కడ చూచినా అదిగదుగో మధుపాన శాలలు
ఎవ్వరి చూచిన హాయ్ హోయ్‌లు బాయ్ బాయ్‌లు
మధురసభరితము నవరస గీతము సరసము విరసము
దారి మధ్యములో ముదుముద్దులతో హత్తుకొనీ గమ్మత్తుగ పదచారణ ॥ఏమని॥

దారి మధ్యలో వేగ నిరోధక ప్రతిబంధకమును ఉల్లంఘించిన
ఎర్రగుర్తులో ఏమైతుందని ఇటు అటు చూచి తుఝ్ఝున బోతే
కిఝ్ఝుకిఝ్ఝున చప్పుడు చేయుచు వెనకంటేనోయ్ రక్షకభటుడు
అడగకుండ అడిగేనోయ్ వాహనచోదక ధృవీకరణము
అడిగి మరీ పుచ్చుకునే వాహన భీమా విధీకరణము
అటు తిప్పీ, ఇటు మడిచీ - ఈ దేశము ధన రుసుమును శతమానం కట్టమనీ
వీడియోలు చెప్పేనోయ్ గౌరవంగ మనకూ, అతి సాదరంగ జతకూ ॥ఏమని॥





అదేమిటమ్మా నీ మగడు
అంట్లగిన్నెలా అలా పడి వున్నాడు?
ఈ వీధంతటికీ వుషారైనవాడు,
కల్లు తాగిన వాడిలా కలవరపెడుతున్నాడు,
విప్పి చెప్పమ్మా
వేపచెట్టు ఎక్కించి
నడ్డి విరగ గొట్టావా?
మల్లెపూలు పట్రాలేదని
మాడు పగల గొట్టావా?
పట్టు చీర తేలేదని, ఓ పట్టు పట్టావా?
ఫకాలుమన్నది శ్రీమతి
పిన్నీ! ఇది హైటెక్కు యుగమన్నది తెలుసా...?
వెబ్‌సైట్‌లో చూసా,
అందులో రంగు, రుచి, వాసనంతా మార్చా,
హైటెక్కు ఉగాది పచ్చడి చేసా,
మనసంతా రంగరించి తినిపించా
మస్తుగా లాగించారు
మత్తులో గమ్మత్తుగ జారుకున్నారు.
వెలవెల బోయింది పిన్నిగారు.
ఓయమ్మో నీ హైటెక్కు వుగాది
పచ్చడికో నమస్కారమే తల్లీ,
బ్రతికుంటే బలుసాకు తినొచ్చే వల్లీ,
నన్ను ఒదిలేయవే మహాతల్లీ!
పారిపోతున్న పిన్నిగార్ని
పళ్ళు కొరుకుతూ చూసింది శ్రీమతి.
పోతే పోవే అలివేలు పిన్నీ,
వున్నాడుగా మా ఆయన,
అదే నాకు పది లక్షలు అన్ని.
తెలివొస్తే తినిపిస్తా,
హైటెక్కు పచ్చడంతా తియ్య తియ్యగా.
సతి ప్రేమను చూపిస్తా,
హృదయమంతా మస్తు మస్తుగా.
స్పృహలోకి వచ్చిన భర్తగారు,
ఆ మాటలు విన్నారు,
అంతే మళ్ళీ తెలివి తప్పిపోయారు.

రుబ్బురోళ్ళు లేవు పిండి రుబ్బుట లేదు
రోకళ్ళు పోయె ధాన్యం దంపుట లేదు
తిరగలన్నమాట అసలు లేదు విసురుటకు తీరుబడే లేదు
మిక్సీ మహాత్మ్యమాయె మీట నొక్కిన చాలు చిటికెలోన అందించు

దూరదర్శనము చేదమన్న చేతిలోన రిమోటు
కారు షికారు చేసి ఇల్లు చేరుదమన్న కారులో రిమోటు
ఆప్తులందరితో మాటలాడుదమన్న తగిలించు చెవిలోన టెలిఫోను రిమోటు
తెల్లవాడి మాయ అదియేమొ గాని సౌకర్యములకు ఏమి లోటు

రాత్రింబవళ్ళు తెలియని కార్యదీక్షతకు
పుస్తకము చదువుట బదులు ఇంటర్నెట్లో సెర్చి కొట్టుటకు
కొట్లు తిరుగుట బదులు 'ఈ బే'లో పచార్లు చేయుటకు
చిన్ని చిట్టెలుక చాలును క్షణములో సర్వము సమకూరును

ఆనందానికి అవధుల్లేని ఈ అమెరికాలో
తెల్లవాడి మహేంద్రజాల మాయా సభలో
సాటిలేని సౌకర్యముల మేటి వాడలో
సకల సౌభాగ్య సామ్రాజ్యంలో

దినదిన ప్రవర్ధమానమౌ కలుపు మొక్కను పోలు
హస్తమస్తక పర్యంతము కార్పల్ టనెల్ సింద్రోముతో
చీకాకు పరచి చిందులేయించు చిన్నారి చిట్టెలుక
అరచేతిలోన అమరి ఆరళ్ళు పెట్టునని ఊహింపరే జనులు





సెంటెన్సు స్కూల్ లెసన్స్‌లో
లెర్న్ చేసి చేసి వొదిలినోడిని
నా పిల్లలు నాన్నా అంటే
పురుగు మీద పడ్డట్టే చూస్తా
డాడీ మమ్మీ నేర్పిస్తా
లార్డ్ లాగ పోజిస్తా
తోటివాడు పైకొస్తుంటే
తొక్కెయ్యాలని చూస్తుంటా
తిరగబడితే నా ప్లాన్లు
ఏడవలేక నవ్వేస్తుంటా
మా ఇంటి చెత్త తోయిస్తా పక్కింటి గుమ్మానికి
వాళ్ళింటి చెత్త గాలి కెగిరి
నా గుమ్మానికొచ్చినా
ఊర్కోను తూర్పారబడతా వాళ్ళ వంశాన్ని
అదర్ స్టేట్ వాడొచ్చి
తెలుగులో పలకరిస్తే
ఇంగ్లీషుకి నే ట్యూన్ అయిపోతా
అదర్ స్టేట్‌కి నేనెళ్తే
అక్కడ తెలుగోడెదురైతే
అయిపోతా టచ్ మీ నాట్
ఫీలైపోతా చిన్నతనంగా
బదులిచ్చేందుకు తెలుగులో
ఉగ్గుపాలతో ఇంగ్లీషు డ్రింకింగ్ నాదైనట్టు
ఊదరగొట్టేస్తా వాడిని
ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ మన తెలుగంటూ
కాలరు మాత్రం ఎగరేస్తుంటా!

ఫ్యాక్షన్ కథలతో చిత్ర'సీమ' విలయం
లోబడ్జెట్ నిర్మాతలకిది దేవాలయం
మొత్తంగా పరభాషా కళాకారులమయం.
తన పద్యం, తన పాటకు వారే గాత్రదానం చేసారు ఆ రోజుల్లో
కథానాయికలందరిదీ ఒకే (డబ్బింగ్) నాలుక ఈ రోజుల్లో
నాడు సినీ నిర్మాణ వ్యయ ప్రయాసలతో కూడిన 'కళ'
నేడు ధనమున్నవాడు యాతన లేకుండా కనే 'కల'
కథలకూ, కథనాలకూ ఎన్నడూ రాలేదు లోటు
పాత కథలకే నేడు క్రొత్త కథకులతో చేటు
నాడు నవరస నట సార్వభౌముల పోషణలో మన నేల వెలసె
నీరసమున నట హీనులతో నేడు తెలుగు తేజం వెలిసె.
అప్పట్లో కవిత్వానికి బాణీ పట్టి పాటలుగా కూర్చేవారు
ఇప్పట్లో పాటలను విడిగా కట్టి కవిత్వాన్ని కూల్చేసారు.
శాస్త్రీయ సంగీత పాలనలో పాత పాట బతుకులు
నేటి పాట పాశ్చాత్యులు విని విడిచిన ఎంగిలి మెతుకులు
ఆ రోజుల్లో, ఒడ్డు, పొడుగు, భాష, హావం, భావం నటనల తంతు
ఈ రోజుల్లో మాజీ నటుల తనయుల, మనవల వంతు.





చీటికీ మాటికీ చిర్రుబుర్రులాడే మా శ్రీవారే నరసింహావతారం
బుద్ధిగా కూర్చునే మా బావగారే బుద్ధావతారం
కనిష్టుడైనా విశిష్టాలోచనగల మా మరిదే వామనావతారం
తండ్రి అడుగు జాడలలో నడిచే మా అబ్బాయే రామావతారం
చిలిపి చేష్టలతో ఇంటిల్లిపాదిని అలరించే మా చిన్నబ్బాయే కృష్ణావతారం
అత్త ఆడపడుచుల ఆరడి అణచిన నేనే కల్కి అవతారం

# 'దోశ'



—శాంతి నేమాని

**దో**శ కోసం ఆశపడ్డా
పప్పుబియ్యం రుబ్బిపెట్టా
ఒక్కరోజు పులియ బెట్టా
ఉల్లి అల్లం కలియ బెట్టా
ఇంగువేమో ఇంక బెట్టా
పచ్చిమిర్చి చిక్కిపెట్టా
జీలకఱ్ఱతో జిలుగుపెట్టా
నెయ్యి వేసి దోశ వేశా
లొట్టలేసి నోట బెట్టా
ఉప్పులేని దోశ నెట్టా
మింగలేక నోరు వెళ్ళబెట్టా!





ఒకరకమయిన భుజాల కుదింపు.
జీన్ పేంటు వేసుకోవాలి.
జుట్టు కత్తిరించుకోవాలి - కాని
తను గీచిన గీటు దాటకూడదు.
ఫేషన్‌గా వుండాలి
పార్టీలకు రావాలి - కాని
పెత్తనం అడగకూడదు
అసలు సిసలయిన ఆంధ్రా మొగుడు కదా మరి.
వున్న సెలవు మూడు వారాలు
ఇంక వారమే మిగిలింది
పిల్ల దొరుకుతుందా
ఆతృత పెరుగుతోంది
ఆంధ్ర రాష్ట్రమంతా జల్లెడ పడితే
అదుగో ఆ మూల
ఒకమ్మాయున్నట్టుందే
పరుగో పరుగు
అమ్మాయీ, అమ్మాయీ
అమెరికా వస్తావా
ఊహు - రాను.
ఏం? ఎందుకని?
అక్కడ -
బొచ్చెలు కడుక్కోవాలి
బట్టలుతుక్కోవాలి
చద్దన్నం తినాలి
చలితో చావాలి.
మరిక్కడో -
ఇక్కడయితే
పనికి మనిషి
బట్టలకి మనిషి
వంటకి మనిషి
ఆఖరికి తినిపెట్టడానికి కూడా
మనుషులే మనుషులు.
ఇంతోటి మొగుడి కోసం
అమెరికా దాకా ఎందుకు
అమలాపురం వెడితే చాలు కదా!

తెలియవలెనని తలిచాయి
మట్టగుడిసె ముందుగ
కార్డులన్ని వ్రాయించెను
ఇసుక దొందు వాటిని
పోస్టు చేసి వచ్చెను
పిత్త పరిగె ప్రేమతో
తీర్చిదిద్దె హాలును
జల్ల పిల్ల కట్టెను
బేనరులా తోరణం
బొమ్మిడాయి మైకునూ
బాగుగా సరిచూసెను
ముఖ్యఅతిథి కప్పగారు
గంట లేటుగ వచ్చెను
టిఫిను టీల సేవనకూ
మరో గంటయే గడిచెను
ముగియువేళకు ఈ సభ
మొదలుపెట్టి రంతట
బావురు కప్ప పరిచయం
పావుగంట పట్టెను
విషయమేది లేకుండా
మైకు వదలలేకుండా
గంట సేపు ఆతడు
డప్పు కొట్టి చంపెను
విజ్ఞతనే వెలిగించు
వక్తలకేది సమయం
ధన్యవాద మర్పించగ
వేదికెక్కి దిగిరంతా
అతిథులంత వెళ్ళిపోతె
అవాక్కయిరి నిర్వాహకులు
ఖాళీ కుర్చీలు బోసిపోయె
ఎలా తెలా ట్యూబులైట్లు
ఎంగిలి పేపర్ ప్లేట్లు
ప్లాస్టిక్ టీ గ్లాసులూ
ఎగిరెగిరే పడ్డాయి
పొర్లి పొర్లి ఫక్కుమన్నాయి.





# "ఏడుకొండలవాని ఆవేదన"



- సరిపెల్ల పద్మావతి

"అయ్యో! ఇదేమిటి దేవీ! ఈ టి.డి.పి. వాళ్ళు
ఇలా ప్రకటించారు. ఇకపై ఇరవై నాల్గు గంటలు
భక్తులకు భగవంతుని దర్శనమట"

"అలా బాధపడితే ఎలా నాథా!
ఆశ్రిత వత్సలురు, ఆపద్బాంధవులు

అవినీతి లంచగొండితనం పరాకాష్టకు చేరింది
కనీసం ఓ సిగిరెట్టైనా ఊరికే తీసుకోకు
ముద్రపడిపోతుంది తస్మాత్ జాగ్రత్త!

మరచేను - ప్రకృతి నిరాకృతి మూలంగా
వరి తరిగినా, మినుము పుష్కలం
నీ తద్దినాలు ఎన్నైనా పెట్టుకోవచ్చిక్కడ
కొదువ లేదు, కొరత లేదు
నీకు మినపట్లు, చిల్లిగార్లంటే ఇష్టమేగా
దండిగా దొరుకుతాయి
శుష్టుగా తిని బెస్టుగా రెస్టు తీసుకో
ఇక మా గోడంటావా ఇంతే సంగతులు
మా కర్మకు మమ్మొదిలెయ్యి
రానున్న మీ తమ్ముడు చూచుకుంటాడు.





"అవును దేవీ! నా సన్నిధానానికి రాగానే
నా దివ్య మంగళ రూపాన్ని మదిలో
పదిల పరుచుకొని, నా అభయ హస్తాన్ని
అందుకొని, నా పాదాల చెంత శరణు పొందాలి
నా ఆ రూపం మదిలోంచి చెరిగి పోకూడదు
అదే నా రూప రహస్యం
కానీ గోవిందా, గోవిందా అంటూ వచ్చిన
పని మరిస్తే ఎలా? ఈ సందట్లో పూజారులు
భక్తుల నెత్తిన శఠగోపం పెడ్తూ
కానుకలకు ఎడం చేయి చాపుతూ
ఇచ్చిన వాళ్ళని దీవిస్తూ, ఇవ్వని వాళ్ళని మొడుతూ
ఇవన్ని చూస్తూ వున్న నిస్సహాయుడిని
ఆలయ కమిటీ వారి చేతిలో బందీని
కుబేరుడి అప్పు చెల్లింపు కొరకే కదా
ఈ పూజలూ, ఈ సేవలూ, దర్శనాలూ
నన్ను నమ్ముకొన్న వారి కొరకే కదా
ఇవన్నీ మౌనంగా భరిస్తున్నాను.
దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేస్తున్నాను.
అయినా ఈ దేవస్థానం వాళ్ళు దయ లేకుండా
నా ఉప్పు, పులుసు తింటూ, నా అనుమతి లేకుండా...."

"ఎంత స్వామిద్రోహం! వారికి విశ్రాంతి కావాలి!
నాకు మీతో మాట్లాడే సమయం ఇవ్వరా!"
"ఇదెక్కడి న్యాయం!....."

"ఇది కలియుగ న్యాయం స్వామీ!
చేసుకొన్నంత వారికి చేసుకొన్నంత మహాదేవా!
ఓర్పు వహించండి! దేవా!
ఎవరైనా భక్తులు స్వామికి విశ్రాంతి
అవసరం లేదా! అని ధర్నాలు చేయకపోరూ!
అంతవరకు భక్తవత్సలురు వేచి చూడాల్సిందే!
మీ అర్ధాంగిని, ఇంతకన్న ఏం చెప్పగలను?
అదిగో స్వామీ! అర్చకుల సుప్రభాత గీతాలు!"

# "స్వర్భాను ఉగాది"



-నాదెళ్ళ పురుషోత్తమ శాస్త్రి

కరవు కోరల్లో మమ్మే ఇరికించి
మీ అన్న చెప్పాపెట్టకుండా అర్థరాత్రి
నిశి ముసుగులో ఉడాయించాడు
ఆ గద్దె ఆక్రమించడానికి
సుదూర యానం చేసి వస్తున్న నిన్ను





ఏడిస్తే నవ్వినట్టు
మాట్లాడితే పోట్లాడినట్టు
పోట్లాడితే మాట్లాడినట్టు
**కొన్ని ముఖాలంతే?!**
పాత ముఖానికి
కొత్త పౌడరద్దుకొని
అద్దంలో చూడబోతే
'అంతస్థులు' సినిమాలో
'నిను వీడని నీడను నేనే' పాట
తరుముకొచ్చినట్టు
ఒడలంతా జలదరిస్తుంది
**కొన్ని ముఖాలంతే?!**
అపరిచితుల ఇంటికెళ్తే
ముఖమ్మీదే తలుపులేసుకుంటారు
చిరపరచితులయితే
ఉలిక్కిపడి చెంపలేసుకుంటారు
**కొన్ని ముఖాలంతే?!**
క్షమించండి! ఆ ముఖాల్లో
ఒకటి నాదే! నిఝం! నమ్మండి!!

# "హైకూలు"



-కొట్టి రామారావు

**పు**ష్ప విలాపం
కవికి ఘన సన్మానం
పూలదండల్తో!

పర్యావరణ
పరిరక్షణపై చర్చ
లేడి మాంసంతో విందు!

ముందే ఎందుకా
డఫేదారుంటేనే మరి
నీకు గుర్తింపు!

ఫీలయికొట్టేవి
కొట్టేందుకు ఫీలయ్యేవి
సభలో చప్పట్లు!

మఱ్ఱిచెట్టూ
మనిషీ -విక్రమిస్తూ
ఊడల్తో - ఊహల్తో!

పక్షిలా చేపలా
గాల్లో నీట్లో తేలే మనిషి
భూమ్మీద నడక (త)?





టెంపెస్టై నీ ఓడను బండి చేస్తుంది
ఆదాయం ఒకటి
వ్యయం రెండు ఒకట్లయితే
బంధాలన్నీ బదిలీలవుతాయి
సామ్రాజ్యాలన్నీ చతికిలబడతాయి
మింగ మెతుకు లేకపోతే
మీసాలకు సంపెంగ నూనంటే ఎలా
పైసా పైసా కూడ బెట్టు
పరమాత్ముడిలా పోజు కొట్టు
బడ్జెట్‌ను ఎడ్జస్టు చేసుకోలేక
భక్త రామదాసు బంధిఖానాలో భజన చేస్తే
భగవాన్ నారాయణుడు భక్తుల భుజముపై
భారాన్ని మోపి బండరాయిగా మిగిలాడు.
అప్పుచేసి పప్పుకూడు వద్దు
తప్పుల తడక గూడు చేయవద్దు.

# 'ప్రబోధం'



- డా॥ తెన్నేటి సుబ్బారావు

సారాలో ఏమున్నది సారం
ధూమం నరకానికి శీఘ్ర ద్వారం
అరక్షణం అరక్షిత మలిన శృంగారం
అన్ని వ్యాధులను అందించు సుందర సంకట తీరం
పేగులు కొరికే అల్సర్లా
సరియాన్సర్లేని కేన్సర్లా
ఏ ఎయిడూ లేని ఎయిడ్స్‌లా
నవజీవన సమాజం భ్రష్టు పట్టి పోవాలా
పార్టీలంటే ఫేషన్
పొగాక్కు లేదు రేషన్





పెళ్ళాం వూరెళ్ళితే తప్ప
పదే పదే జరగడం కనాకష్టమయ్యేది!!
మరిప్పుడో -
రాత్రి పది దాటి వచ్చిన మగడు
కాలయముడిలా కనిపిస్తున్నాడా ఇల్లాలికి
బుల్లితెర కుటుంబ సీరియళ్ళ సీన్‌కి
అరక్షణం అంతరాయం కలిగించినా
సహించదు.... భరించదు ఆ ఇంటావిడ
ఇవ్వాళ ఏ వెధవా పోయించడం లేదా మందు?
ఇంత తొందరగా తగలడ్డారింటికి అంటుంది
అతగాడికి అన్నం పెట్టడం
పక్కలోకి చేరి పండుగ చీరకి ఇండెంటు పెట్టడం
జరగనే జరగవు
సీరియల్లో శాడిష్టు అత్తగారి చేష్టలని
కన్నులారా తిలకిస్తూ తన్మయురాలవుతుంటుంది
మొగుడ్ని గాలికి వదిలి
కన్నులున్నా గంతలు కట్టుకున్న
ఆధునిక గాంధారి అవుతుంది

సినిమాల్చూసి యువత
బుల్లితెర సీరియళ్ళతో స్త్రీ మాత
బుర్రల్ని పుచ్చుబెట్టుకుంటుంటే
మగాళ్ళు బయట స్వేచ్ఛా జీవులవుతూ
ఇంటికొచ్చి మూర్ఛనలు పోతున్నారు

\- పుస్తక పఠనాన్ని మింగేసిన
బుల్లితెర అనకొండా!
నెమ్మది నెమ్మదిగా
సర్వం స్వాహా చేసేస్తోంది
కిమ్మనకుండా!!

# "వారు మరియు పీస్"



- టి. సుధీర్‌బాబు

**వా**రు అంటే
చిన్నవారు
పెద్దవారు
ఇదేం కాదు మాకు 'వార్' అనే వినపడ్తోంది అంటారా?
ఆ అర్థంలోకే పోదాం





అలా నన్ను తన్నకండీ బాబూ
మీవాడి స్నేహితుల బృందానికి పెట్టిన ముద్దు పేరే అది
"ఏంట్రా, ఇడియట్" అని ఆ అమ్మాయి మీవాడిని తిట్టిందా?
డోంట్‌వర్రీ, అది తిట్టు కాదండీ -
ఆ అమ్మాయి మీవాడిని ఎంతో ఇదిగా పిలిచిన
ముద్దు గొలిపే ముచ్చటైన పిలుపది!!
ఏమిటీ? ఆ కాలేజీలో కొత్త స్టూడెంట్స్‌ని రాక్షస క్రీడతో
ఏడిపిస్తున్నారా?
అది శాడిజం కాదంటే నమ్మండి, దాని ముద్దుపేరు ర్యాగింగ్
ఇంకా ఇదేముందిగాని -
ఆ కాలేజీలో లెక్చరర్‌కిచ్చే గౌరవం చూసారూ...
అబ్బబ్బో...
ఆ లెక్చరర్‌ని స్టూడెంట్స్ ముద్దుగా తిట్టే తిట్లు
కొట్టే కొట్లన్నీ నిజమని చెవిలో పువ్వు పెట్టుకొని నమ్మేస్తున్నారా?
ఛ.... ఛ.... అవి గురుశిష్యుల మధ్య హాస్యావినాభావ సంబంధాలేనండీ,
ఏమిటేమిటీ.... ఆ స్టూడెంట్ పెళ్ళికి ముందే
'పిల్ల'ని కన్నదని నోరు నొక్కేసుకుంటున్నారా?
అదే మీ వి'చిత్రం' అనుకోకండీ
అదే ఈనాటి నాగరికత స్టైల్ అని
తెల్సుకుంటే సరి!!
ఇంకా -
అనాథ శరణాలయాల్లో పెరుగుతున్న పిల్లల సంఖ్య, పెరుగుతున్న
వృద్ధాశ్రమాల సంఖ్య
టెల్గు... టెల్గు... అని తెలుగును కూనీ చేసేవారి సంఖ్యా
ఇవన్నీ చూసి... ఏమిటీ ఈ 'పిచ్చి' మాలోకం అని
అనుకుంటున్నారా?
ఇది పిచ్చిమా'లోకం' కాదండీ
'పచ్చి' మానవ లోకం!
ఇది చలికాలం కాదండీ, కలికాలం!!
చెవులు చిల్లులు పడే కాలం
కళ్ళకు కాయలు కాచే కాలం
కీ బోర్డులు, రిమోట్‌లు నొక్కి -
వేళ్ళు వాచిపోయే కాలం
స్థూలంగా -
మానవుడు అభివృద్ధి పథంలో 'పోయే' కాలం.

# "కావలెను"



– డా॥ గాయత్రీదేవి

**పో**స్టుంది, భర్తీ చేస్తారా?
రిజిస్ట్రేషన్లు లేవు
రిజర్వేషన్లు లేవు
రికమండేషన్లు లేవు
ఉత్తరాలే కాదు
దక్షిణలూ అవసరం లేదు
పోస్టుంది, భర్తీ చేస్తారా?





నీ ఉనికి జీవునికి ఆనందం
నీ అదృశ్యం దేవునికీ నిర్వేదం -
అసలు! సగం 'మంది' జిహ్వాన నీది 'తాతాచార్ల ముద్ర'
అందుకోసమే సుమీ! ఆవురావురంటూ లేస్తారు నిద్ర!!
ఊరించిన ప్రియుడు ప్రియురాలి చేతికిచ్చే 'పిల్ల చందమామ'
ఒట్టు! నీ వెనుక పడక మానుతుందా 'కాఫీ భామ'
నీ రూపం స్వచ్ఛం! నీ మనసో తూలిక
'జంగిడి'గా లాగించినా! మా పొట్ట బహు తేలిక -
అల్లన మెల్లన 'అంగట్లో' కొచ్చి చేరే 'మబ్బు పింజె'వి
వేసవినే కాక అన్ని కాలాలా మా నోట కరిగే 'పాలముంజె'వి -
లేత అరిటాకుపై 'తెల్ల కృష్ణుడ్లా' నీ గుర్తులు
నేయీ - వడా నీకు భుజకీర్తులు!
నిన్ను చేత్తో స్పృశించడం ఓ వరం
చెంచాలతో ఈ తీరు నీ పాలిట అనాచారం -
కొబ్బరి పచ్చడి కెంతో - అల్లం చెట్నీ కంత
కారప్పొడి కెంతో - సాంబారు కంత
నీ దృష్టి సమతుల్యం - నీ సృష్టి మా భాగ్యం -
ఓ...నా! 'వైట్ టాబ్లెట్టూ'.... మా దైనందిన ఆనందాల రాకెట్టూ...
నువ్వా!!
దేవతలకి మస్కాకొట్టొచ్చిన ఊర్వశి అధరామృత సూక్తివి
మా బ్రేక్‌ఫాస్ట్ బిరబిరలకు విముక్తివి -
అయ్యహో! ఇల 'ఇడ్లీ' నీ లీల... ఇంతింతని పొగడనేల!
అణువణువుకీ అవార్డులున్నా
అద్భుతమైన నీ సేవకి గుర్తింపులేదన్నా....
అందుకే... అందుకే.... నేను గుర్తిస్తున్నా... మనసా - శిరసా కీర్తిస్తున్నా...
ఏమని పొగడుదునే నిన్ను 'ఎనిమిదో వండర్'!
నువ్వు మా ఫలహారాలలో అలెగ్జాండర్!!-

# "అస్పష్టకవితలా - అవ్యక్తభావాలు"



- పింగళి వెంకటరమణరావు

"యినుమును ఎర్రగా కాల్చి సమ్మెటలు వేసే అతను బ్లాక్స్మిత్
బంగారాన్ని కరిగించి నగలు చేసే అతను గోల్డ్స్మిత్"

అయితే ఏమిటని కొట్టి పారేయకు
ఎందుకలా చూస్తావు, యిదో అస్పష్ట ద్విపద!
అర్థం కావాలంటే చెప్పాలి అష్టపదుల్లో
వాక్యాల అర్థం వృత్తిపరమైన కులధర్మం
అంతర్నేత్రం విప్పి చూడు వాక్యాల మధ్య





పొరబాటున తెచ్చి -
పాపం ఆమె ఇంటి కెళ్ళి తాళాలు లేక
ఇంటి తాళం పగలగొట్టిన వైనం -
పుస్తకం అడిగిన శ్రీవారికి దువ్వెన,
అన్నం పెట్టి - ఆధరవులు వడ్డించమరిచి
అలాగే చూస్తున్న వైనం,
ఉప్మా రవ్వకు - ఉప్పుడు రవ్వ పొరబాటున
కలబోసి - ఉప్మా చేస్తే....
గుటక పడక పిల్లలు గుడ్లు మిటకరించినవేళ
పెళ్ళికని కొన్న కందిపప్పు - శనగపప్పు
కలబోసి డబ్బాలో పోసి - ఏరలేక
బొబ్బట్లకు పనికిరాక - తర్వాత 6 నెలలు
సాంబారే చేసుకున్న వైనం -
చిన్నబాబుకి కారియర్‌లో కంగారులో -
వట్టి పెరుగు వేసిన దుర్ఘటన -
తోడు పెట్టక మరచి పాలనే
పెరుగుగా భోంచేసిన వైనం,
ప్రతిసారీ జ్ఞాపకం వుంచుకోవాలి
అవుసరమయినవి మాత్రమే మరచిపోయే స్థితి,
ఫ్లయిట్‌కి బయల్దేరి పాస్‌పోర్టు
పదిలంగా దాచి మర్చిపోయిన సంఘటన -
ఉత్తరం అమ్మాయికి రాసి పోస్ట్ చేశాననుకొని
దిండు క్రిందే దాచిన వైనం -
ఎన్నని చెప్పను - నా మతిమరపు యిక్కట్లు
ఇన్నన్ని కావని....
విసిగి వేసారిన శ్రీవారు - ప్రతిసారి
తప్పించుకుందుకు అన్ని పన్లు నాకే
అప్పగించి - తాను ఖుషీ చేస్తూ
కోప్పడే అవకాశం మాత్రం తనకే
వుంచుకుంటున్న గొప్పదనం....
ఏమని చెప్పుదు - నా మతిమరుపు
యిక్కట్ల గోల!!.....

**SiliconAndhra**

www.siliconandhra.org

**SUJANARANJANI**

Swabhanu

Ugadi Haasya Kavisammelanam - 2003

Special Publication

*Chief Editor*

**Kiran Prabha**

*Editorial Board*

**Anand Kuchibhotla**

**Gunda Shiva Charan**

*Cover Design*

**Prasad**

*Illustrations*

**Kuchi**

*Typesetting and Designed at :*

**RACHANA,** Hyderabad - 500 044

*Title Printed at :*

**Charita Graphics,** Hyderabad - 500 020.



# 'అప్పారావు ఆటోబయోగ్రఫీ'



\- శివ చరణ్

పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది
నేను పుట్టగానే నాన్నకు అప్పు పుట్టింది
నా పేరు అప్పుడే అప్పారావు అయింది
బాల్యం తొలిమంచులా కరిగింది
జ్ఞాపకాల పొర్లల్లో మిగిలింది
అనుకోని అతిథిలా యవ్వనం తలుపు తట్టింది
పక్కింటి సుబ్బలక్ష్మి మీద ప్రేమ పుట్టింది
అమలాపురం బై ఎలక్షన్ నుండి అమెరికా

## *Acknowledgements*

Our Sincere Thanks to :

**Sai Gundavelli**
*President & CEO, Solix Systems*

**Veena Gundavelli**
*President & CEO, Emagia Corp.*

**Dileep Kondiparti**

**Srinivas Prabhala**

**Prasad**

**Kuchi**

*'Rachana'* **Sai**



# 'శతృవు'



-బ్రహ్మానందం గొర్తి

**నా** జుట్టుకి నిప్పెట్టి, నీ వేళ్ళతో నా గొంతు నలుముతావు!
నేనెంత హెచ్చరించినా నిర్లక్ష్యం చేస్తావు!
వేలెడు లేవు, "నాకు చెపుతావా?" అని తీసి పారేస్తావు!
నా చితికి నిప్పెట్టి, ఆనందలోకాల్లో తేలుతావు!
నే కాలుతున్న క్షణ క్షణం మత్తులో మునుగుతావు!
ఎన్నిసార్లు కాల్చి చంపినా తనివి తీరదు, నన్ను మరలా మరలా చంపుతావు!
నీ వళ్ళు కాలుతుందని అనిపిస్తే, నన్ను నలిపి పారేస్తావు!
నీ అంతు చూస్తా, మా అమ్మ మీద ఒట్టు,
నేనెవరో కాదు, నాలుగు అంగుళాలు కూడా లేని, సిగరెట్టుని!

# నవ్వుల జెండా రెపరెపలు....!

వసంతాలు తరలి రానీ, శిశిరాలు కదలి పోనీ... ఆగి చూసే తీరిక లేదు.

చెరువుగట్టు మీద నిద్రగన్నేరు నవ్వినా, తెల్లవారి వెన్నెల్లో మంచుపూలు వెలిగినా.... ఆస్వాదించే ఓపిక లేదు.

జీవనయానం వాయువేగంతో పోటీ పడుతోంది....

ఖండాల మధ్య దూరం కుచించుకు పోతూ, సముద్రాలు ఇంకిపోతూ... ప్రపంచ మొత్తం 'చిన్నారి చిట్టెలుక' క్లిక్‌లో ఒదిగిపోతోంది.

నిలిచి చూస్తే యుద్ధం... పక్కవాడితో యుద్ధం.... నీతో నీకే యుద్ధం!

కదిలావంటే పరుగు పందెం... పద.... పోదాం... పైకి పైపైకి....'ఎక్కడికీ?....' ఎక్కడికైనా సరే..... ఎంత దూరమైనా సరే..... వ్యాపారమైనా సరే, ఉద్యోగమైనా సరే.... కొండ మీదికి చేరుకోవాలి, కోటీశ్వరుడ్ని కావాలి....!

పదవి... డబ్బు... హోదా... పరపతి... పరుగు... పరుగు... పరుగో పరుగు!

'ఏమోయ్ తమ్ముడూ.... ఒక్క నిమిషం ఆగవూ...?

చిరునవ్వుల్ని చెరిపేసుకున్న నీ మొహాన్ని ఒక్కసారి చూసుకో,

నవ్వుల స్నేహాన్ని వదిలేసిన నీ దినచర్యని ఓసారి సమీక్షించుకో,

నవ్వుల సాంగత్యం మరచిపోయిన నీ జీవనశైలిని ఓసారి గమనించు....!

చిరునవ్వులో, ముసి ముసి నవ్వులో, పెదాలు దాటిన నవ్వులో, పెదాల మీది నవ్వులో ఏదో ఒకటి.... నవ్వడం మళ్ళీ అలవాటు చేసుకో, నవ్వులు పంచుకున్న రోజే పండుగ అని తెలుసుకో...!'

❁ ❁ ❁

అప్పుడే సంవత్సరం తిరిగిపోయింది. అమెరికా సంయుక్త రాష్ట్రాల పశ్చిమ తీరంలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన తెలుగు కవి సమ్మేళనం, 'సిలికానాంధ్ర' చేసిన ఈ ప్రయోగాన్ని సాహితీ ప్రియులు విజయవంతం చేసిన సన్నివేశం ఇంకా మా మనస్సుల్లో మెదులుతూనే ఉన్నాయి. ఈసారి స్వభాను ఉగాదికి మరో సరికొత్త సాహిత్య కార్యక్రమాన్ని నిర్వహించాలనుకోవడం, దాన్ని 'హాస్య కవి సమ్మేళనం'గా నిర్ణయించడం, మరలా ఆంధ్రదేశంలో నవ్వుల కవితల పోటీ నిర్వహించడం... ఇదిగో ఇలా ఈ కవితా సంకలనాన్ని మీ ముందుకి తీసుకురావడం... ఊహల్ని నిజం చేస్తూ.... సాహితీ మహాప్రస్థానంలో మరో మైలురాయిని అధిగమిస్తున్న ఈ క్షణంలో... మీ అందరికీ 'సిలికానాంధ్ర' మరోసారి కృతజ్ఞతలు తెలియచేస్తోంది.

అమెరికాలో ఒక తెలుగు సంస్థ 'హాస్య కవి సమ్మేళనం' నిర్వహించడం, ఆ సందర్భం



నువ్వు అన్నీ చూసుకు తింటే మంచిది
వాడు శుద్ధ తిండిపోతు, ఆవులూ, గేదెలూ కూడా లాగించేస్తాడు

మా పిల్లలు చెప్పిన మాట వింటారు, బుద్ధిమంతులు సుమా
నీ పిల్లల్ని కొంచెం అదుపులో పెట్టాలేమో
వాడి పిల్లల్లా, అమ్మ బాబోయ్, ఇంటికొస్తారంటేనే భయం

నేను కుండ బద్దలు కొట్టినట్టు మాట్లాడతానోయ్
నువ్వు మాట్లాడేముందు కొంచెం ఆలోచించుకోవాలి
వాడు నోటికొచ్చినట్లల్లా పేల్తాడు

నాకు కోపం ఎక్కువ రాదు. ఒచ్చినా వెంటనే మర్చిపోతాను
నువ్వు కొంచెం ఆవేశం తగ్గించుకుంటే మంచిది
వాడు ఉత్త కోపిష్టి వెధవ, ఏం చూసుకునో మరి

మా ఇల్లు మాకు కరెక్టుగా ఉంది
మీ ఇల్లు మెయిన్‌టెయిన్ చెయ్యడం కష్టం కాదూ
వాడు గొప్పకి పోయి ఆ కస్టమ్ హౌస్ కట్టించి, పేమెంట్స్ కట్టుకోలేక చస్తున్నాడు

మా ఆవిడ చాలా అండర్‌స్టాండింగ్, అందగత్తె సుమా.
మీ ఆవిడ పరవాలేదు. షి ఈజ్ ఓకె.
వాడి పెళ్ళాం సూర్యాకాంతం, ఎలా భరిస్తున్నాడో?

నేను తెలుగు అసోసియేషన్ ప్రెసిడెంటుగా ఉన్నప్పుడు
అందరూ చాలా సంతోషించారు,
బ్రహ్మాండమైన ప్రోగ్రాములు పెట్టాను కదా
నాకు బాగా జ్ఞాపకం, నువ్వు ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు పాపం చాలా అవస్థ పడ్డావు
వాడు అంతా సెల్ఫ్- ప్రమోషనూ, వాళ్ళమ్మాయిల డాన్సులూనూ,
అందరికీ ఒళ్ళు మండిందనుకో

నా కథలు, కవితలూ చాలా బ్రిలియంట్‌గా, కొత్త పంథాలో ఉంటాయి
నువ్వు కొన్ని కొన్ని బాగానే రాస్తావు సుమా, కీప్ ఇటప్
వాడి మొహం, వాడికి అసలు రాయడమే రాదు.

*(నందివాడ భీమారావుగారి "భీమా కలాపం" ఇచ్చిన స్ఫూర్తితో)*

❁

# ఈ సంకలనంలోని కవితలు - కవితాలంకారికులు


| | | |
|---|---|---|
| ☛ఎనిమిదో ప్రపంచ యుద్ధం .................. | యర్రమిల్లి విజయలక్ష్మి | 9 |
| ☛హైటెక్ ఉగాది పచ్చడి .......................... | డా. రాగతి రమ | 12 |
| ☛తెలుగోడి తెగులు ................................ | తమిరిశ జానకి | 14 |
| ☛దశావతారాలు ..................................... | జంధ్యాల కిరణ్మయి | 16 |
| ☛అమెరికా దాకా ఎందుకూ? .................. | జి.ఎస్. లక్ష్మి | 18 |
| ☛గడియారం .......................................... | విడియాల చక్రవర్తి | 20 |
| ☛ఏడుకొండలవాని ఆవేదన ..................... | సరిపెల్ల ప్రభావతి | 21 |
| ☛క్షమించండి ........................................ | యన్.కె. నాగేశ్వరరావు | 24 |
| ☛బడ్జెట్ ................................................. | ఎన్. జగదీశ్వరి | 26 |
| ☛బుల్లితెరనకొండా! ................................ | కెఎన్నార్ నమ్మి | 28 |
| ☛'పోయే'కాలం ...................................... | చలపాక ప్రకాష్ | 30 |
| ☛హోటల్లో... అలెగ్జాండర్ ........................ | 'కూచి' సాయి శంకర్ | 32 |
| ☛ఇల్లాలి మతిమరుపు ............................ | పింగళి సీత | 34 |
| ☛నాలోకి నేను ........................................ | యలమర్తి అనూరాధ | 36 |
| ☛అస్పష్ట కవితలు - అవ్యక్త భావాలు ....... | పింగళి వెంకట రమణరావు | 38 |
| ☛కావలెను ............................................ | డా. గాయత్రీదేవి | 40 |
| ☛వారు మరియు పీచ్ ............................ | టి. సుధీర్ బాబు | 42 |
| ☛ప్రబోధం .............................................. | డా. తెన్నేటి సుబ్బారావు | 44 |
| ☛హైకూలు ............................................. | పొట్టి రామారావు | 46 |
| ☛పాపం నాన్న ........................................ | ఆర్డీయల్ | 47 |
| ☛స్వర్భాను ఉగాది ................................. | నాదెళ్ళ పురుషోత్తమ శాస్త్రి | 49 |
| ☛సభాయనమః ....................................... | కోనేరు కల్పన | 52 |
| ☛అమెరికా తెలుగు కవుల హాస్య కవితా సౌరభాలు | | 53 - 72 |




**అమెరికాకి దారి.... అటూ.... ఇటూ....:**

అమెరికా వెళ్ళాలంటే ముందుగా కావాలి వీసాలు
అవి రాకుండా అప్పుడే తీసెయ్యొద్దు మీ మీసాలు
అయిదరాబాదూ విశాఖా గోదారీ గుంటూరూ బందరూ
అటూ ఇటూ చూడండి ఏదారిన పోతున్నారో అందరూ

**వేరు వేరు వేరులు:**

సుబ్బారావు వెళ్ళే ఆ మెత్తటి రోడ్డు పేరు సాఫ్టువేరు
అప్పారావుని చేయమన్నాడు వాళ్ళ సారు హార్డువేరు
నరసమ్మగారు పూర్తిగా వేరు అందుకే చదివేసింది నర్సింగు
ఎవరేం చేసినా అమెరికాలో చేయాల్సింది మాత్రం బాక్సింగు

**సుబ్బారావు:**

సుబ్బారావు ఆరు నెలల్లోనే పూర్తిచేశాడు ఆరోకిల్లు
అమెరికా పోటానికి తాకట్టు పెట్టాలేమో వాకిలీ ఇల్లు
వీసాలిప్పించటానికి ఏజెన్సీలుంటాయిట వెడితే పట్నం
డబ్బు చాలకపోతే పెళ్ళి చేసుకుని గుంజటమే కట్నం

**అప్పారావు:**

అప్పారావు మంచి కాలేజీలోనే చదివాడు ఇంజనీరింగు
ధనవంతుల పిల్లాడే అంటున్నది వేలి మీది డైమండ్ రింగు
కాకపోతే ఎటు పోవాలో ఎలా పోవాలో ఏమీ తెలీటం లేదు
చేతిలో జెర్రిపోతంత అమెరికా రేఖ! మరి విధి బలీయం కదు

**నరసమ్మ:**

నరసమ్మగారికి రోగుల్ని చూస్తే ఎంతో నీరసం చచ్చేంత ఎలర్జీ
మందులివ్వాలన్నా మాట్లాడాలన్నా పారిపోతుంది ఆమె ఎనర్జీ
అవతలివారికి ఇంజక్షన్ పొడవాలంటే ఆవిడకి అమిత భయం
అయినా సరే అమెరికా పంపిస్తానని ఇచ్చాడా ఏజెంటభయం

**బైబై బర్డీ:**

సుబ్బారావు దూరదేశం వెడుతున్నాడని నాన్నకి దిగులు
కొడుకుని వదల్లేని ఆ అమ్మకేమీ తెలీటం లేదు రాత్రీ పగలు
అప్పారావు తల్లికి మాత్రం బాగా పీకుతూనే వుంది మళ్ళీ మళ్ళీ
ఏ తెల్లపిల్లో అతన్నెగరేసుకుపోతే మరి కట్నం హుళ్ళికి హుళ్ళి

**హుష్ కాకి:**

నరసమ్మగారి ముఖంలో వెళ్ళేదాకా చిందులేసింది చిరునవ్వు
వెళ్ళబోయే ముందు బాధపడింది గుర్తుకొచ్చి దేశం మీద లవ్వు
ఈసాలొచ్చేసినాయండి అన్నాడు ఏజెంటు నాలుగు జేబులు నిండగ
అమెరికాకి కాకిలా ఎగిరింది విమానం ఆరోజు వాళ్ళందరికీ పండగ. ❁

వెర్రి ఆనందంతో విలవిలలాడుతూ, ఆర్తనాదాలు చేస్తున్నాడు....
పగలు, రాత్రి కళ్ళు సెట్ మాక్స్ కంకితం చేసి
పక్షవాతం కమ్మినట్టు చలన రహిత విచిత్ర జడావస్థలో
మమ్మీ, డాడీ డ్రాయింగు రూంలో -
కీలకమైన రోజుల్లో వాడి డాడీ, వైరస్ అటాకై సిక్కవుతాడు...
కోటాను కోట్ల దేశ ప్రజ వింతరోగంతో అతలాకుతలమైపోతుంటే -
సామాన్యుడు పాపం.... ఆయననగా ఎంత...
ప్రవాహంలో గడ్డి పరక... తప్పుతుందా కొట్టుకుపోక...!
హైటెక్కు దొరలాట తీట అంటుకుందే తప్ప - విరుగుడు లేదిప్పట్లో....
మరిప్పుడు దేశభక్తికి కొత్త నిర్వచనం ఆ ఆరాధనే...!
దేశ ప్రేమని చాటుకోవటమంటే మనసా, వాచా మన జట్టు విజయాన్ని కాంక్షిచటమే..!
ఫిక్సింగులు, బెట్టింగులు, వరుస పరాజయాలు...
విదేశీ పిచ్చిలపైన కుదేలైన అగ్రశ్రేణి యోధులు...
అయితేనేం... చింత లేదు... రాజు తలచుకుంటే ముద్దులకు కొదవా... బ్రేవో....!
రెండు దశాబ్దాలనాడు వరించిన సంచలన స్వప్నం....
అయ్యా.... బాబూ! నాయనలారా... మరోసారి నిజం చెయ్యండి... అద్చాలు...
దేశం ధన్యమైపోతుంది...! యజ్ఞాలు, యాగాలు....జపాలు... తపాలు, శాంతి హోమాలు
సర్వమత ప్రార్థనలు... మా వంతు కర్తవ్యంగా... 'పరువు నిలపరా దేవుఁడా....!'
పాపం... నిస్సహాయుడు... వాడు మాత్రం ఏం చెయ్యగలడు...?
అంతర్జాతీయ మార్కెట్... గ్రేట్ కమర్షియల్ కమాడిటీ...
గెలుపు విశ్లేషించటం ఎవడి తరం...!
పరుగు కింత - పట్టు కింత, పరుగుకీ - పట్టుకీ ఇంత - మొత్తం ఆట కింత...
గెలుపు ఓటములు మాఫియాధీనాలు - ఫిక్సైన ఆట లైవ్‌లో...
దేశభక్తి నిలువెల్లా పులుముకున్న ఆటగాడు నిమిత్తమాత్రుడు...
ఓడేదెవరు... గెలిచేదెవరు... సర్వం మిధ్య...
టూర్ల మీద టూర్లు - మాచ్‌ల మీద మాచ్‌లు - సిరీస్ మీద సిరీస్
విరామమంతా షూటింగు షెడ్యూల్సు... స్పిన్నింగ్ మన ధ్యేయం...!
నో... ఇడియాటిక్ టాక్... నువ్వసలు భారతీయుడవేనా... దేశద్రోహి...!
మారిపోయిన దేశప్రేమిప్పుడు...
దివారాత్రులు మాయాజాలంలో చిక్కుకుని మతులు పోగొట్టుకున్న వీరాభిమానం.
బాట్స్, స్టంప్స్, షూస్, డ్రెస్సు - డ్రింకు - డైటూ మైదానం లోపల బయటా
నిలువెల్లా బ్రాండ్ సింబల్స్
దూరపు కొండలు నునుపు... విదేశీయం మరీ మెరుపు...





ఎంత బావుంటుందో తెలుసా!
అర్ధరాత్రి కడుపుల్లో మంటల సంగతి వేరే మాట.

భారతాన్ని వ్రాసే ముందు తిక్కన సోమయాజీ,
విజయనగరాన్ని నిర్మించే ముందు హరిహర బుక్కరాయల్లూ
పారిజాతాపహరణాన్ని వ్రాసే ముందు తిమ్మన్నా,
ఆదిగా సప్త సముద్రాలనీ ఒక బుక్కలో బుక్కిలి పట్టిన ఆగస్త్యుడూ,
ఈ ఆవకాయ డొక్కని చప్పరించే ఆ పనులు చేసి ఉంటారు!!!

అంతవరకూ ఎందుకు, నా అనుమానం, అనే ఉంటాడు
అమరజీవి పొట్టి శ్రీరాములు తన శ్రీమతితో
ఆమరణ నిరాహార దీక్ష ముందు రోజు...
"ఏదీ, ఒక డొక్క ఉన్న చక్కటి ఆవకాయ ముక్కతో
పెరుగు అన్నం పెట్టు: ఎన్నాళ్ళకో మళ్ళీ" అని
అందుకే అంటాను నేను, చక్కటి తెలుగు జాతికి నాందీ, ప్రస్థావన
చేసింది ఈ ఆవకాయ డొక్కే అని....

చూయింగు గమ్ము చప్పరిస్తే
రెండు క్షణాలలో దవడ పీకే గాని
చప్పటి గమ్మే మిగులుతుంది
ఆవకాయ డొక్కకున్న ఆఫ్టర్ టేస్టు ఏదీ?
నక్కజిత్తుల వాడిని నమ్మకుగానీ,
ఆవకాయ డొక్కని చప్పరించే వాడిని నమ్ము
ఇది ఒక్కటే ఈ సన్యాసి కమ్మని వాక్కు.

రెక్కాడితే కాని డొక్కాడని ఈ జీవన సంఘంలో
ఆవకాయ డొక్కని చప్పరించే అదృష్టం ఎందరికి?
అందుకే మొక్కిన వరమిచ్చిన వేల్పునైనా వదలుతాను కానీ,
వదలను, ఏ ఆవకాయ డొక్కని.....

ద్వితీయ బహుమతి పొందిన కవిత

# "హైటెక్ వుగాది పచ్చడి"



డా॥ రాగతి రమ

ఆ రోజు ఉగాది
ఉదయం తొమ్మిది
ఉష్ట్రపక్షిలా పడివున్నాడో భర్తగారు
వుయ్యాల వూగుతూ వుంది అతని శ్రీమతిగారు
సుడిగాలిలా ప్రవేశించింది పక్కింటి పిన్నిగారు.
ఒసే అమ్మడూ
ఉగాది పచ్చడి అప్పిస్తావా ఓ గిన్నెడు
వచ్చే ఏడాది తీర్చేస్తానే ముద్దుగుమ్మడూ
ఓ అంటూ రాకెట్టులా దూసుకెళ్ళింది
వనితామణి వంటింట్లోకి.
తెచ్చింది ఉగాది పచ్చడి ముసి ముసి నవ్వుల్తోటి.
పోతూ పోతూ పిన్నిగారు ఓ లుక్కేసింది.
లక్కులేని వాడిలా పడివున్న అతగాడ్ని





# 'ఆవకాయ డొక్క'



-సన్యాసి

రెక్కాడితే గాని డొక్కాడని ఈ జీవన సంఘంలో
ఆవకాయ డొక్క చప్పరించే అనుభూతీ, అదృష్టం ఎందరికి?

డొక్కా సీతమ్మ చేతికి ఎముక లేదే
ఆ మాటకొస్తే ధధీచికి కూడా లేదు.
"డొక్కడు" అంటే ఎవరనుకున్నావు?
బక్క చిక్కినవాడనుకున్నావు కాబోలు!

ద్వితీయ బహుమతి పొందిన కవిత

# "తెలుగోడి తెగులు"



— తమిరిశ జానకి

తెలుగోడిని నేను

తెలుగు లాంగ్వేజి నాది
తెలుగు ల్యాండ్ మీద పుట్టి పెరిగినోణ్ణి
తెలుగు స్టేట్‌లోనే బతుకుతున్నోడిని
దేశభాషలందు తెలుగు 'లెస్సన్న'





# 'అమెరికా అందాలు'



— మారేపల్లి వెంకటశాస్త్రి

ఏమని వర్ణించేను నేనేమని వర్ణించేను
అమెరికా అందాలను ఏమని వర్ణించేనూ

రమ్యమైన ఈ దేశం రమణీయమైన ఆ రూపం
ఎక్కడ చూసిన కిక్కిరుసులతో జనసమూహ వ్యూహముతో
చక్కనైన వీధులతో ఎంచక్కనైన వెలుగులతో
దారులు పలుదారులు దారులలో రహదారులు

తృతీయ బహుమతి పొందిన కవిత

# " దశావతారాలు "



—జంధ్యాల కిరణ్మయి

**న**ట్టింట నడయాడే మా మామగారే మత్స్యావతారం
గడపగడపనీ మందగమనంతో దాటే మా అత్తగారే కూర్మావతారం
ముప్పొద్దులా తిన్నా నీరసమని మూలిగే మా ఆడపడుచే - వరాహావతారం
నిప్పుల్లో ఉప్పులా చిటపటలాడే మా యింటి అల్లుడే పరశురామావతారం





# 'చిన్నారి చిట్టెలుకే'



-అపర్ణ మునుకుట్ల గునుపూడి

**వా**హన మహాయోగమన్న ఇదియె కాబోలు
కాలినడకన తిరుగు ఖర్మ తప్పెను సుమ్మ
కారులో కూర్చున్న సరి ఎల్లరు సరుకు అందించువారలె
ఆనందమే నా భాగ్యమంటి అమెరికా వచ్చిపడితి

తృతీయ బహుమతి పొందిన కవిత

# అమెరికా దాకా ఎందుకూ?



- జి.ఎస్. లక్ష్మి

**బు**జ బుజ రేకుల పిల్లుందా - అనుకుంటూ
జుయ్‌మని విమానం దిగిన
జులపాల జుట్టు పిల్లవాడి చేయందుకుందుకు
చిలకల్లాంటి పిల్లలు ఎదురు చూస్తుంటే -
అదిగో
ఇంటర్వ్యూ మొదలు
ఏం పేరమ్మా నీది
అబ్బే పాతకాలం పేరు
పోనీలే మార్చుకుంటాను
ఒకలాంటి అమెరికా నవ్వు
ఏం చదివావమ్మా
ఓహో కంప్యూటరు కాదా
మరి వుద్యోగం దొరకడం కష్టమే





# సినీరంగం నాడు-నేడు



- వేణుగోపాల్

**నా**టి తెలుగు సినిమా పౌరాణికాలకు పుట్టినిల్లు
జానపద, సాంఘిక, అభ్యుదయ నాటకాలకు మెట్టినిల్లు
నటన, అభినయాలకు మనది కన్నతల్లి
కళామతల్లికి నీరాజనం 'అన్న' కల్పవల్లి.
నేటి సినిమా ప్రేమ కథలకు నిలయం
యువతను తప్పుదోవ పట్టించే వలయం

తృతీయ బహుమతి పొందిన కవిత

# 'గడియారం'



- విజయాల చక్రవర్తి

క్షణ క్షణం గుండె డప్పును మోగించుకొంటూ
అరక్షణమైనా విశ్రాంతి తీసుకోకుండా
నిరంతరం శ్రమించే శ్రమైక జీవులం!
గంట కొకసారి మాత్రమే
గాఢంగా కౌగిలించుకునే ప్రేమికులం!
నేటి తరంలో
అన్యోన్య దాంపత్యానికి ఆదర్శప్రాయులం!





# అమెరికా తెలుగు కవుల హాస్య కవితా సౌరభాలు


☛ దోశ .................................................. శాంతి నేమాని 54
☛ సినీరంగం నాడు - నేడు .................................. వేణుగోపాల్ 55
☛ చిన్నారి చిట్టెలుక .................................. అపర్ణ మునుకుట్ల గునుపూడి 57
☛ అమెరికా అందాలు .................................. మారేపల్లి వెంకటశాస్త్రి 59
☛ ఆవకాయ డొక్క .................................. సన్యాసి 61
☛ అమెరికా వంటింటిపజ్యాలు .................................. సత్యం మందపాటి 64
☛ వక్రవ్యాకరణం .................................. వంగూరి చిట్టెన్‌రాజు 66
☛ కాటన్ చీరె .................................. విజయలక్ష్మి నీలంరాజు 68
☛ శత్రువు .................................. బ్రహ్మానందం గొర్తి 69
☛ హసనం మరచిన ప్రహసనం .................................. శాంతి కూచిభొట్ల 70
☛ అప్పారావు ఆటోబయోగ్రఫీ .................................. శివచరణ్ 71

కలియుగ ప్రత్యక్ష దైవం, వడ్డీకాసులవారు
ఆపద మొక్కుల దైవం కదా! స్వామీ!
కోరిక కోర్కెలు తీర్చె కొంగు బంగారం...."

"ఏం దేవీ! మేమంటే మీకు కూడ అంత
పరిహాసంగా వుందా! నా హృదయ దేవేరివి
నా హృదయంలో వున్నావు కదా!
నా బాధలు సగం పంచుకొంటావనుకొన్నాను
కానీ..."

"కాదు స్వామీ! మీ బాధ నాది కాదా!
ఇది వరకు ఏకాంతసేవ అయి
పవ్వళింపు సేవ అయ్యే సరికి అర్ధరాత్రి అయ్యేది
కాసేపు మనం సరససల్లాపాలాడుకొని
కనులు మూసి కునుకు పడ్తుందో లేదో!
'కౌసల్యా సుప్రజా రామా!' అంటూ అర్చక స్వాములు
సుప్రభాత సేవ, పంచామృత స్నానలు
అర్చనలు, తోమాలసేవలు, ధర్మ దర్శనాలు,
ప్రత్యేక దర్శనాలు, సేవలు, దర్శనాలూ....
కానీ! స్వామీ! ఇవాళ మీరు ఎంత సుందరంగా
ఉంటారో! శుక్రవారం! సర్వరూప దర్శనం!
సకలాభరణాలు, వజ్రకవచం, కిరీటం
మిమ్మల్ని వర్ణించడం, ఆ ఆదిశేషుని తరం కాదు
వైకుంఠంలో కూడ లభించని అపూర్వ దర్శనం"

"అమ్మో! ఇవాళ శుక్రవారమా! అయితే ఇవాళంతా
ఈ ఆభరణాల బరువుతో కృంగిపోవలసిందేనా
ఈ నా దర్శనం కోసం వచ్చే భక్తులు
నన్ను కనులారా చూస్తారో లేదో
తోపిడిలూ, త్రొక్కిసలాటలూ
భక్తితో, ఆర్తితో వస్తారు కాని ఏం లాభం
నన్ను చూడగానే కళ్ళు మూసుకొని లెంపలు
టపటపా కొట్టుకోవడం, గోవింద నాదాలూ"

"అదేమిటి స్వామీ! అంత మాట అన్నారూ."





# 'సభాయనమః'




\- కోనేరు కల్పన

**మం**చినీటి చెరువది
మంచి పెంచు గుణమది
చిన్న పెద్ద చేపలు
చెలిమిగలా జీవులు
సభలు చేసి సఖ్యత
చాటి చెప్ప నెంచెను
పెరుగుననుచు విజ్ఞత
సంబరపడిపోయెను
ఒక్క చెరువు వారము
ఒద్దికతో నున్నాము
నలుగురకూ మన ఖ్యాతి

# "క్షమించండి!"




- యస్.కె. నాగేశ్వరరావు

**కొన్ని ముఖాలంతే?!**
కత్తెర మార్కు పెదాలు
ప్రశ్నార్థకపు చూపులు
నవ్వినా ఏడ్చినట్టు





కాళ్లు కడుక్కోమనడం మాట అటుంచి
కనీసం దాహం తీర్చడానికి, గ్లాసెడు నీళ్లు
యిచ్చేవాళ్లు లేరు ఇక్కడ
మాకే లేక మంచినీళ్లు, కారుస్తున్నాం కన్నీళ్లు!

రైలు కూత వినవస్తోంది, కొంప తీసి రైలెక్కేవా!
ప్రమాదం తప్పి బయటపడ్డట్టున్నావు
అవున్లే, విమానమైనా నమ్మకం లేదుగా
ఏలాగైతేనేం వచ్చేశావు - అదే పదివేలు!

మరి నెత్తిన కట్టెల మోపేది!
ఇక్కడ వంటగ్యాస్ భగ్గుమంటోంది
ఇంధనమైతే పుష్కలంగా
సాగరగర్భంలో వుంది కాని
ధనం మాత్రం సామాన్యుని జేబులో లేదు
అయినా ఆ జేబూ నీది కాదుగా నీకేం లోటు?!

అన్నట్టు విసనికర్ర ఏది!
అసలే వేసవి కాలం.
నీరు లేక కరెంటు మనుషుల్లోనే లేదు
విద్యుత్తుకు నీళ్లొదులుకోవలసిందే
కరెంటు కష్టాలు తప్పవు.
ఎప్పటికప్పుడు పెట్రోల్ ధరలు పెరిగినా
నీ విలాసాల కారు షికార్లకేం లోటుండదు
భరించేది ప్రభుత్వమే కదా!
నీ జేబులో చెయ్యి పెట్టే పని వుండదుగా!
సొమ్మొకడిది సోకొకడిది అన్నట్టు
ప్రజల సొమ్మే కదా! ఎంత దుబారా కావడం లేదు
పూడ్చలేని బడ్జెట్ లోటు ఎలాగూ వుంది
నిండా మునిగిన వాడికి చలేమిటి -
అవసరానికి అప్పులు పప్పు బెల్లాల్లా
దొరుకుతుంటే బాధేం వుంది?

# 'బడ్జెట్'



- ఎన్.జగదీశ్వరి

**బా**ర్టర్ నుంచి బడ్జెట్ వరకూ ఎదిగినా
బతుకు గతుకుల బాటే
బడ్జెట్‌ను ఎడ్జస్టు చేసుకో
లేకపోతే





# "పాపం నాన్న"



- ఆర్డీయల్

**నా**కు రాజధాని ప్రయాణం అంటే
మా శ్రీమతికి పరమానందం!
అమ్మాయిలకు ఆవకాయ సీసాలు
కోడలుకు గోంగూర
కొడుక్కు కొత్తిమీర కారం
మనుమలకు పప్పు చెక్కలు

❁ ❁ ❁

ఆవకాయ జాడీ జాగ్రత్త
నూనె కారకుండా పెట్టండి
- అసలే పరధ్యాన్నం!

❁ ❁ ❁

రాజధానికి చచ్చి చెడి చేరి
అందరికీ అన్నీ అందజేస్తే
మా అమ్మ ప్రేమతో పంపిందని
మురిసిపోతారు -
ఈ మోసుకొచ్చిన నాన్నకు
"పాపం" గూడా చెప్పరు.

❁

# బుల్లితెరనకొండి!



— కెఎన్నర్ నమిత్ర

సాయంత్రం ఆఫీసు పనివేళలు ముగిసినా
ఆలస్యంగా ఇల్లు చేరిన మగనికి
ఇంతాలస్యమయ్యిందేం? ఎక్కడ తగలడ్డారనే
అక్షింతలు తప్పనిసరయ్యేవి ఒకప్పుడు!
మగడు గతి తప్పడం
తెగతాగి మతి తప్పడం కూడా





ఎన్నిటిలోనో రాంగ్ నోషన్
ఎటువైపెళ్తోందీ నేషన్
వందే మాతరం
వందే మా తరం
వందే మాత్రం
ఇదేనా నేటి సూత్రం
కోటికి పడగలెత్తినా
కూటికి మడుగులొత్తినా
అంతా విచార గోచార ఫలితం
అగమ్యగోచరం ఆర్థిక శాస్త్రం
కులం, మతం భాషా ప్రాంతం
అన్నిటిలోనూ వర్గం భేదం
అందరికీ సతతం ఖేదం
అదేకదా కొందరికి మోదం
హాస్యానికైనా దాస్యానికైనా హద్దు కావాలి
అలక్ష్యం సోమరితనం రద్దు చేయాలి
అప్పుడే అభ్యుదయం పొద్దు పొడుస్తుంది
అభివృద్ధి సూర్యుడ్ని మబ్బు విడుస్తుంది.

# “పోయే” కాలం



— చలపాక ప్రకాష్

మీకు కీళ్ళు నొప్పులా?
నేటి సినిమాల్లోని డ్యాన్స్ చూసి నేర్చుకోండీ
మీ ఒళ్ళిక సరి!
మీవాడు మెలికలు తిరిగిపోతున్నాడా?
సారీ!
అవి ఆకలి నెప్పులు కాదు, తిన్నదరక్క చేస్తోన్న
డాన్స్ ఫీట్లు అని మీరెప్పుడు తెల్సుకుంటారో!
హబ్బబ్బ! ఏమిటో ఆ గార్ధభ రాగాలు అని
తొందరపడి తిట్టకండీ!
అవి ఈనాటి కొత్త గొంతులు, కంకర రాళ్ళలా గరగరా
కుర్రకారు చేత నృత్యం చేయించే సరాగాలే అవి!!
తొట్టిగ్యాంగ్, సారీ!





కానీ -
అర్థాలు వేరయినా యుద్ధానికి అనర్థం మాత్రం ఒక్కటే.
ఒక్కటనుకోనివారు
వార్ వద్దంటే ‘కష్ బుస్’ లాడతారు.
ఆ ఆడేవాళ్ళు జనాన్ని తమతో ఆడిస్తారు.
ఆడని వాళ్ళని ఇదిగో బూచి అని పేచి పెడతారు చిన్నపిల్లలాగా
తాయిలం కింద ఓ దేశాన్ని ఇచ్చేద్దాం
అనుకుంటే పోయేదేముంది?
అనకుంటేనే పోయేది ముందుంది!
పోనీ -
వార్ ముద్దంటే
సామాన్యుల గుండెలు మాత్రం పీచ్ పీచ్‌మంటాయ్
మాన్యులకవే పీస్ పీస్ మంత్రంలా వినబడ్తాయ్
చూశారా మేం కూడా అదే చెప్పాం ‘యుద్ధం అంటే శాంతి’ అని
గర్వంగా ప్రకటిస్తారు.
అయినా -
సగటు జీవికి ఇవేమి అవసరం?
పెళ్ళాం నస ఒక్కటే బ్రతుకులో సరసం!?

# "హోటల్లో... అటెండెంటర్"




- కూచి సాయి శంకర్

నువ్వు!
ఫలహారాల అధిదేవతవు
ఆవిర్లు కక్కే అమృతపు చుక్కవు -
సర్వర్ల సర్వానివీ
కష్టమర్ల తొట్టతొలి కోరికవు!
ఏదున్నా లేకున్నా





అనుభవం:
లేకుంటే ఆనందిస్తాం
ఉన్నా - సర్దుకుపోతాం
పోస్టుంది, భర్తీ చేస్తారా?
స్కేలు:
ఊఁ కొడితే లక్షలు గుమ్మరిస్తాం
వాయిదాల మీద మరికొంత ఇప్పిస్తాం
అడిగినపుడల్లా -
ఆమ్యామ్యాలు సమర్పిస్తాం
పోస్టుంది, భర్తీ చేస్తారా?
ఇన్సెంటివ్‌లు:
పనిచేసే దాసిని ఇస్తాం
పనులు చూసే మనిషిని ఇస్తాం
పొట్ట చూసే తల్లిని ఇస్తాం
పక్కలోకి రంభనీ ఇస్తాం
పోస్టుంది, భర్తీ చేస్తారా?
రిటైర్మెంటు:
రిక్రూట్‌మెంటే తప్ప
రిటైర్‌మెంటు లేదు
స్వచ్ఛంద విరమణ స్వేచ్ఛకి -
ఆటంకం లేదు
పోస్టుంది, భర్తీ చేస్తారా?
ఆఖరుగా అర్హత :
ప్రయోజకత్వంతో పనిలేదు
పుణ్య పురుషుడు కూడా కానవసరం లేదు
కేవలం పురుషుడయితే చాలు
పోస్టుంది, "భర్త", చేస్తారా?

# "ఇల్లాలి మతిమరుపు"



-పింగళి సీత

**క**విత రాయాలంటే కలమెక్కడో పెట్టి వెతుకులాట,
కళ్ళజోడు పెట్టుకునే ఇల్లంతా కలతిరుగుడు
కాలి చెప్పులెప్పుడు రెండు రకాలుగా కలిసి తొడుక్కోవడమే-
పట్టుచీర కట్టి పెళ్ళికి బయల్దేరి - దోవలో
ఇంటికి తాళం వేశానా అన్న అనుమానం -
శ్రీవారితో చివాట్లు,
మీటింగ్ కని వెళ్ళి స్నేహితురాలి హాండ్‌బాగ్





అవ్యక్త భావాలు చెలరేగుతాయి
యినప పనిముట్లతో యిళ్ళకు కన్నాలు
అవసరమొస్తే మెడ నరకడాలు
దోపిడీలకు గురి నగలున్నవారు
స్మిత్ లిద్దరూ స్వస్తి అంటే జీవనభృతి వారికెలా?
పొలాలు దున్నడానికీ, కూరలు తరగడానికీ
యిళ్ళు కట్టడానికీ, బస్తాలు కుట్టడానికీ
యినుముతో చేసిన పనిముట్లు కావాలి
సువర్ణ పరికరాలు ఎందుకూ కొరగావు
అయినా ముద్ద బంగారం దేశాలకు ధనం
నగల బంగారం స్త్రీల కలంకారం
అవసరాల సమయంలో అమ్ముకుంటే సొమ్ము
అందుకే స్మిత్ లిద్దరూ సమాజానికి కావాలి
గేయ పాదముల నడుమ ఎంత భావముందో
అర్థమవడానికీ, అర్థం పీకడానికీ
చదివి ఆలోచించే పాఠకులు కావాలి
అయితే ఆ అవ్యక్త భావాలు
వ్రాసిన వారికీ, చదివే వారికీ
ఒకేలా ఉండాలని ఎక్కడా లేదు!

"ఆస్పత్రిలో మాసిన దుప్పట్లతో మంచాల వరుసలు
నీలాకాశంలో ఎగురుతున్న తెల్లటి కొంగల బారులు"

యిదీ అస్పష్ట కవితే
పాఠకులారా యిక మీదే ఆలశ్యం ఆలోచించడం!
వాక్యాలు వ్రాసి ముక్కలు చేసినట్టుంది కదూ?
కథలు వ్రాసేవాడు కవిత్వం చెబ్తే ఏమవుతుంది మరి?!

# "నాలోకి నేను"



- యలమర్తి అనూరాధ

నిన్ను చూడగానే
నమస్తే అన్నా
ముఖమంతా
నవ్వు పులుముకొని
మనసులో మాత్రం
ప్రతిచెత్త వెధవకి





నమస్కారాల దండోరా
వెయ్యలేక ఛస్తున్నా!
ఆకాశం కంటే విశాలం
నీ హృదయం
కొలవటానికి మాటలు చాలవు
స్తుతి సంపాదకీయం మొదలు
ఏడిశాడు
నిముషానికో హత్య
నిత్యహంతకుడు బిరుదు
ఇసుకలో రేణువులు లెక్కబెట్టలేనట్లు
వీడి వెధవ పనులకు అంతెక్కడ?
మనసులో మక్కీ మాటల మూటలు
అదండి నాలోకి నేను తొంగి చూస్తే
అన్నం మొత్తం చూడాలా ఒక్క మెతుకు చాలదూ!